క్లుప్తంగా

అష్టోత్తర శత ఘటా మండపం



కోటదుర్గమ్మ సన్నిధిలో ప్రతిష్ఠించిన అష్టోత్తర శత ఘటాలు

భామిని: మండలంలోని బత్తిలి కోటదుర్గమ్మ(పోలీస్ దుర్గ) ఆలయంలో వెలిసిన దుర్గామాతా సన్నిధిలో 108 మంది మహిళలతో ప్రతిష్ఠించిన అష్టోత్తర శత ఘటాలకు నిత్య పూజలు కొనసాగుతున్నాయి. ఈ నెల 10న 108 మంది మహిళా భక్తులు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తీర్థాలతో తెచ్చిన ఘటాలను అమ్మవారి 108 నామాలను జపిస్తూ పురవీధుల్లో తిరువీధి నిర్వహిస్తారని ఆలయ కమిటీ తెలిపింది. అనంతరం కోటదుర్గమ్మకు అభిషేకిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన



కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

సీతంపేట: వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని దిగువకలువరాయి గ్రామ రైతులకు సేంద్రీయ వ్యవసాయ విధానంపై మంగళవారం అవగాహన కల్పించారు. కొండచీపురు, జీడి, మామిడి, పైనాపిల్ పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణా చర్యలపై వివరించారు. వివిధ కషాయాల తయారీపై శిక్షణ ఇచ్చారు. గిరిజనులు పండించే పంటలు, మార్కెటింగ్ సౌకర్యాలపై ఐటీసీ బృందం తెలియజేసింది. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, వెలుగు డైరెక్టర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణా తరగతులు

గుమ్మలక్ష్మీపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు బుధవారం నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్.సాల్మన్‌రాజ్ ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. రెండు రోజుల పాటు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. పంచాయతీల అభివృద్ధి, నిధుల సద్వినియోగం, విధులు, బాధ్యతలపై శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

పత్తిలో తెగుళ్లపై అప్రమత్తత

సీతంపేట: పత్తిలో తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త ఎస్.లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని మానాపురం, తుంబకొండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న తదితర పంటల యాజమాన్య పద్ధతులపై వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.
ఫొటో: 08పీఎల్‌కేడి76: పత్తిలో యాజమాన్య పద్ధతులను వివరిస్తున్న శాస్త్రవేత్త లక్ష్మీనారాయణ

మల్లెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

సీతంపేట: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని దారిమల్లి సమీపంలో ఉన్న మల్లెమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు మంగళవారం జరిపారు. కలశ పూజ, కుంకుమార్చనలు చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ కిటకిటలాడింది. ఆలయ కమిటీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు.

లక్ష్మీదేవిగా దుర్గమ్మ



ప్రత్యేకాలంకరణలో దుర్గమ్మ

గరుగుబిల్లి: మండలంలోని పెద్దూరు దుర్గాదేవి ఆలయంలో లక్ష్మీదేవిగా దుర్గమ్మ భక్తులకు మంగళవారం దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అంపోలు వెంకటరమణ శర్మ ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మండల కేంద్రంలోని శ్రీషిర్డీసాయి బాబా ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి హోమం, సామూహిక కుంకుమార్చనలు చేశారు.

ఇక ప్రైవేటు కిక్కు



ఆఫ్‌లైన్‌లో వచ్చిన మద్యం దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

- మద్యం టెండర్ల దరఖాస్తుల స్వీకరణలో అధికారులు
- నేటితో ముగియనున్న దరఖాస్తుల స్వీకరణ గడువు
- 11న లాటరీ...12 నుంచి నూతన పాలసీ అమలు
- షాపులు దక్కించుకునేందుకు కూటమి నాయకుల యత్నాలు
- నూతన మద్యం పాలసీపై మహిళా సంఘాల మండిపాటు

పాలకొండ రూరల్/గుమ్మలక్ష్మీపురం: మందుబాబులకు ఇకపై కొత్త కిక్కు ఎక్కనుంది. కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ పేరిట ప్రైవేటు విధానం అమల్లోకి తేనుంది. మద్యం షాపుల టెండర్ ప్రక్రియకు 'పచ్చ' జెండా ఊపింది. ఈ క్రమంలో ఈ నెల 9 వరకూ దరఖాస్తుల స్వీకరణకు సమయం నిర్ణయించారు. ఇదే నెల 11వ తేదీన లాటరీ విధానంలో షాపులు కేటాయించనున్నారు. 12వ తేదీ నుంచి నూతన పాలసీ అమల్లోకి వస్తుంది. గత ప్రభుత్వం మద్యం ధర పెంచం ద్వారా వాడకం తగ్గింపునకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మద్యంపై పూర్తి పట్టు సర్కారుకే ఉండేలా చర్యలు చేపట్టగా కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ మోజులో మద్యంపై లాభాపేక్షను దృష్టిలో పెట్టుకుని విచ్చలవిడితనానికి తలుపులు తెరిచింది. మద్యం వ్యాపారం కోసం కొంతమంది సిండికేట్లుగా ఏర్పడి చక్రం తిప్పే పనిలో పడ్డారు.

జనాభా ప్రాతిపదికన..

మండలాల్లో జనాభా ప్రాతిపదికన మద్యం షాపులను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఈ క్రమంలో పాలకొండ, కురుపాం నియోజకవర్గాల పరిధిలో 11 షాపుల వంతున 22 దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ షాపుల ప్రక్రియలో భాగంగా గీత కార్మికులకు అవకాశం కల్పిస్తామన్నారు. అయితే స్పష్టమైన విధివిధానాలను ప్రభుత్వం విడుదల చేయలేదు. దీంతో ఎక్సైజ్ శాఖ తమ కార్యాలయాల ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఓ వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేయవచ్చు. అయితే రూ.2లక్షలు నాన్ రిఫండబుల్ ఫండ్‌ను ఒక్కో దరఖాస్తుకు చెల్లించాలని నిబంధన పెట్టారు. లాటరీలో షాపు దక్కినా, లేకున్నా ఈ మొత్తం వెనక్కిరాదు. లాటరీలో దుకాణం వచ్చిన వారికి రెండేళ్ల కాలపరిమితి ఉంటుంది. ఈ క్రమంలో నియోజకవర్గాల్లో డిమాండ్ ఉన్న మండల పరిధిలో మద్యం షాపులకు ఎంత మంది కలసి సిండికేట్‌గా ఉండాలి, ఎంతెంత నగదు పెట్టుబడులు పెట్టాలనే తర్జనభర్జనల్లో కూటమి శ్రేణులు బిజీగా ఉన్నాయి.

9 మండలాల పరిధిలో..

పాలకొండ, కురుపాం నియోజవర్గాల పరిధిలో తొమ్మిది మండలాలున్నాయి. జనాభా ప్రాతిపదికన పాలకొండ అర్బన్ పరిధిలో 4, మండల పరిధిలో 2, ఏజెన్సీ సీతంపేటలో 2, భామిని మండలంలో 2, వీరఘట్టం మండలానికి 2 దుకాణాలు నిర్ణయించగా మంగళవారం నాటికి ఆఫ్‌లైన్‌లో 8, ఆన్‌లైన్ విధానంతో కలిపి 96 దరఖాస్తులు పడ్డాయి. గుమ్మలక్ష్మీపురం మండలంలో 2, కురుపాం మండలంలో 2, కొమరాడ 2, జియ్యమ్మవలసలో 2, గరుగుబిల్లి మండలంలో 3 దుకాణాలకు ప్రస్తుతం ఆఫ్‌లైన్లో 59, ఆన్‌లైన్లో 18 దరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. పట్టణాలతో పోల్చుకుంటే మండల పరిధిలో షాపులపై వ్యాపారులు మక్కువ చూపుతున్నట్లు నమోదైన దరఖాస్తుల సంఖ్య స్పష్టం చేస్తుంది.

మద్యాన్ని నియంత్రించాలి



ప్రభుత్వం మద్యం ధరను తగ్గించటం కంటే పూర్తిగా నియంత్రించేలా చర్యలు చేపట్టాలి. అధికారంలోకి రాకమునుపు వీటని కట్టడి చేస్తామన్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఈ విధమైన చర్యలు చేపట్టడం సరికాదు. మద్యం కారణంగా మధ్య తరగతి, గ్రామీణ ప్రాంత మహిళలపై అధిక ప్రభావం ఉంటుంది. గతం కంటే ధర తగ్గించటంతో వినియోగం మరింత పెరిగి ఆరోగ్యాలు పాడవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు కచ్చితంగా మద్యం దుకాణాలను పూర్తిగా నియంత్రించాల్సి ఉంది. – వి.ఇందిర, జిల్లా శ్రామిక మహిళా సంఘం కన్వీనర్

క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం



దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఉన్నతాధికారుల సూచనతో క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నాం. నియోజకవర్గ పరిధిలో 11 దుకాణాలకు సంబంధించి ప్రస్తుతం ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా 96 దరఖాస్తులు వచ్చాయి. నేటితో గడువు ముగియనుండటంతో మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశాలున్నాయి. దరఖాస్తు చేసేందుకు వచ్చే వారికి అవసరమైన సూచనలు అందిస్తున్నాం. రోజువారి వివరాలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నాం.
– కె.సూర్యకుమారి, ఎక్సైజ్ సీఐ, పాలకొండ

సస్యరక్షణ చేపట్టాలి



పెదఖర్జలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

గుమ్మలక్ష్మీపురం: వరి, పత్తి పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కురుపాం ఏడీఏ ఎ.నిర్మలాజ్యోతి సూచించారు. మండలంలోని పెదఖర్జ, తాడికొండ గ్రామాల్లో ఏవో సీహెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పండిస్తున్న పంటలను తొలుత ఏడీఏ పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ఏదైనా తెగులు బారిన పంట పడిన వెంటనే వ్యవసాయ సిబ్బంది సూచనలు, సలహాలతో నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందజేశారు. పంటల్లో పొటాష్, పోషకాలు, రసం పీల్చే పురుగుల నివారణకు జిల్లేడు ఆకు ద్రావణం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది వై.గణేష్ చంద్ర పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి

కొమరాడ: మండలంలోని కోటిపాం కాలనీ నుంచి గుంపేశ్వరస్వామి ఆలయానికి బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మంగళవారం భూమిపూజ చేశారు. ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.1.25 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కూనేరు గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి, వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు శనపతి ఉదయ్‌శేఖర్ పాత్రుడు, గులిపిల్లి సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

మిశ్రమ పంటల సాగుతో అధిక ప్రయోజనాలు



పత్తిలో మిశ్రమ పంటల సాగును పరిశీలిస్తున్న ఎంపిఓ సింహాచలం, శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరమణ

భామిని: ప్రకృతి సాగు విధానంలో చేస్తున్న మెట్ట పంటలలో మిశ్రమ వ్యవసాయంతో అధిక లాభాలు సాధ్యపడతాయని వాస్సన్ సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటరమణ, ఏఓ కె.సింహాచలం అన్నారు. మండలంలోని కారిగూడలో హెచ్‌డీఎఫ్‌సీ పరివర్తన్ పథకంలో భాగంగా వాస్సన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రకృతి సాగు గిరిజన రైతులతో మంగళవారం సమావేశమయ్యారు. ప్రధానంగా సాగుతున్న వాణిజ్య పంట పత్తిలో పది రకాల మిశ్రమ పంటల సాగుపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన రైతులు పండించిన మిశ్రమ పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అందుతున్న ఆదాయాలపై వాకబు చేశారు. పత్తిలో రకరకాల చిరుధాన్యాలు, కూరగాయలు, పప్పుధాన్యాల సాగులో అంచెలంచెలుగా వస్తున్న ఆదాయం, పంట దిగుబడి గుర్తించారు. వాస్సన్ సంస్థ సభ్యులు, వెలుగు ప్రతినిధులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



శిక్షణలో మాట్లాడుతున్న ఈఓపీఆర్‌డీ కృష్ణారావు

భామిని: గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల సక్రమ నిర్వహణలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బాధ్యత వహించాలని ఎంపీడీఓ బి.చంద్రరావు, ఈఓఆర్‌డీ జి.కృష్ణారావు మంగళవారం సూచించారు. మండల పరిషత్తులో రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలకు వస్తున్న నిధులు, వినియోగంపై, అమలు చేస్తున్న కార్యక్రమాలను చిత్ర రూపంలో రీసోర్స్‌పర్సన్లు భవానీ శంకర్, కె.సంతోష్‌కుమార్ వివరించారు. కార్యదర్శులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు తిరుపతిరావు

సీతంపేట:

గిరిజన గ్రామాల్లో విషజ్వరాలతో గిరిజనులు చనిపోతుంటే ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు ఆరోపించారు. స్థానిక గిరిజన సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్‌లుగా ఉండడానికి బెడ్స్ సరిపడకపోవడంతో మందులు తీసుకుని ఇళ్లకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు ఆస్పత్రులపై ఆధార పడుతున్నారన్నారు. గ్రామాల్లో రక్షిత మంచినీరు లేక గెడ్డలపై ఆధారపడుతున్నారని తెలిపారు. టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎ.భాస్కరరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ఆందోళన చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

పాలకొండ: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్‌ఎంయూ జిల్లా నాయకులు కె.శంకరరావు కోరారు. మంగళవారం ఉదయం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే పరిష్కరించాలని, లేకుంటే దశల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిఎల్.రావు, సుబ్బారావు, రాజేష్, వైకుంఠం, ఎస్‌టి.రావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించండి



వైద్యారోగ్య సిబ్బందికి సూచనలిస్తున్న వైద్యారోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు

గుమ్మలక్ష్మీపురం: ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వైద్యారోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. మండలంలోని దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రతీ గ్రామంలో ప్రతీ వారం తాగునీటి స్వచ్ఛత పరీక్షలు చేయాలని, ఎక్కడైనా నీరు కలుషితమైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, ప్రజారోగ్యం కాపాడాలని ఆయన తెలిపారు. అపరిశుభ్రత, కలుషిత నీరు, ఆహారం వల్లే వ్యాధులు ప్రబలుతున్నాయన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిశిఖర గ్రామాల్లోని గర్భిణులను ప్రసవ తేదీకి ముందుగానే వసతిగృహాలకు తరలించాలన్నారు. ప్రతి నెలా గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి బి.శైలజాస్వాతి, ఏఎంవో సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు సత్యరాజ్, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.



గరుగుబిల్లి: ఆశ కార్యకర్తలకు సూచనలిస్తున్న డీఐవో నారాయణ

గరుగుబిల్లి: దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఎం.నారాయణ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశ డే కార్యక్రమానికి ఆయన హాజరై వైద్యారోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణులు, బాలింతలు, నవజాతి శిశువుల్లో ఏవైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే వెంటనే ఉన్నత స్థాయి సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి, జ్వరపీడితులను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి కార్తీక్, సూపర్‌వైజర్లు ప్రకాష్, జయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 104 దరఖాస్తులు

గుమ్మలక్ష్మీపురం: మద్యం దుకాణాల ఏర్పాటు కోసం గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాల నుంచి మొత్తం 104 దరఖాస్తులు వచ్చాయని కురుపాం ఎక్సైజ్ ఎస్‌ఐ జె.రాజశేఖర్ తెలిపారు. ఇదే విషయమై మంగళవారం విలేకరులతో మాట్లాడిన ఆయన.. గుమ్మలక్ష్మీపురం మండలానికి కేటాయించిన రెండు దుకాణాల కోసం 21 దరఖాస్తులు, జియ్యమ్మవలస మండలానికి కేటాయించిన రెండు దుకాణాల కోసం 59 దరఖాస్తులు అందాయన్నారు. ఆసక్తి ఉన్న వారు గురువారం కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

సీతంపేట: గర్భిణులు సకాలంలో సరైన పౌష్టికాహారం తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ విజయపార్వతి అన్నారు. మండలంలోని హడ్డుబంగి సబ్‌సెంటర్‌లో మంగళవారం గర్భిణులకు ఆశా డే కార్యక్రమంలో భాగంగా పరీక్షించారు. పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మర్రిపాడు వైద్యాధికారి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గోకులాల నిర్మాణాలు పూర్తి చేయాలి : పీఓ



గోకులం నిర్మాణాలు పరిశీలిస్తున్న పీఓ

సీతంపేట: ఐటీడీఏ పరిధిలో చేపడుతున్న గోకులం నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలని ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. గుమ్మడ, పులిపుట్టి, పెద్ద బగ్గ, బొండి గ్రామాల్లో గోకులాలను మంగళవారం ఆయన పరిశీలించారు. వీటి నిర్మాణాలు నాణ్యతతో ఉండాలన్నారు. అనంతరం పులిపుట్టి గ్రామంలో 104 వైద్య శిబిరాన్ని చూశారు. రోగులకు మందులు ఇవ్వడానికి సరిపడా ఉన్నాయా? లేదా అనేది అడిగి తెలుసుకున్నారు.

కోటదుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

- మహాలక్ష్మీదేవిగా కోటదుర్గమ్మ
- కోటదుర్గమ్మను దర్శించుకున్న మాజీ స్పీకర్



వీరఘట్టం: ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీకోటదుర్గతల్లి



పాలకొండ: మహాలక్ష్మీదేవిగా కోటదుర్గమ్మవారు

పాలకొండ: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ కోటదుర్గమ్మ వారిని పెద్ద సంఖ్యలో భక్తులు మంగళవారం దర్శించుకున్నారు. మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం కల్పించారు. మంగళవారం కావడంతో అమ్మవారికి వేల సంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పరిసర ప్రాంతాల నుంచి మహిళలు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలతో మొక్కులు చెల్లించారు. వందల సంఖ్యలో మహిళలు ఘటాలతో తిరువీధిగా తరలివచ్చారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సూర్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మలు తమ్మినేనికి ఆలయ మర్యాదలతో ఆహ్వానించి పూజలు చేశారు.

లోకపావనీ నమో స్తుతే...

వీరఘట్టం: వీరఘట్టంలో వెలిసిన శ్రీకోటదుర్గతల్లికి మంగళవారం దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేశారు. లోకపావనీ నమోస్తుతే అంటూ భవానీ భక్తులు తొలుత పూజలు చేయగా తర్వాత మహిళలు కుంకుమ పూజలు చేశారు. కిమ్మి గ్రామంలో భవానీ భక్తులు నాగావళి నదీ తీరంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి పూజలు చేశారు.



పాలకొండ: ఆలయంలో పూజలు చేస్తున్న తమ్మినేని సీతారాం దంపతులు

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన తెలంగాణా రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, ఫ్లాట్ నెం.3-759, రోడ్ నెం. 42 కాపురస్తులు భోగి సన్యాసిరావు కుమారుడు భోగి రాజేష్ రావు ఇచ్చిన భోగట్టా పై ఈ పేపర్ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయనది ఏమనగా! నా క్లయింటున్నూ, కింతలి రాధ మరియు మొనింగి రేఖ అనువారు హైదరాబాద్ కాపురస్తులు భోగి సన్యాసిరావు మరియు భోగి లక్ష్మీభాయ్ యొక్క సంతతి అయివున్నారనియు, సదరు భోగి సన్యాసిరావు గారికి పార్వతీపురం మన్యం జిల్లా, వీరఘట్టం మండలం మరియు రెవిన్యూ గ్రామంలో ఈ దిగువ షెడ్యూల్ లోగల భూములు మరియు ఇండ్లు వారి పూర్వీకుల నుండి సంక్రమించి నేటి వరకు సదరు ఆస్తులు ఉమ్మడి ఆస్తులు గానే ఉన్నవనియూ, దరిమిలా సదరు సన్యాసిరావు గారు అమె భార్య లక్ష్మీభాయ్ వారి కుమార్తెలు కింతలి రాధ మరియు మొనింగి రేఖ ఇన సలుగురు నా క్లయింటుని నష్ట పెట్టాలనే దురుద్దేశ్యంతో నా క్లయింటుకు రావలసిన వాటాను ఇవ్వకుండా నోటీసు షెడ్యూల్ ఆస్తులను 3వ పార్టీలకు అమ్మజూపాలనే దురుద్దేశ్యంతో ఉన్నట్లు నా క్లయింటు తెలుసుకొని దరిమిలా నా క్లయింటు మహారాజశ్రీ శ్రీకాకుళం జిల్లా జడ్జి వారి కోర్టులో O.S.No.45/2024 గల దావాను తనకు రావలసిన వాటా నిమిత్తం దాఖలు చేసినారు. అంతేకాకుండా I.A.No. 180/2024 గల పిటిషన్ ను సదరు దావా పెండింగులో ఉన్నంత వరకు ఎటువంటి అమ్మకాలు, కొనుగోలు వంటి వ్యవహారములు పై తెలిపిన అసామీలు జరపరాదని దాఖలు చేయగా, శ్రీ కోర్టువారు నా క్లయింటు కోరిన విధంగా తే.23.09.2024 దిన మధ్యంతర ఉత్తర్వులు జారి చేసియున్నారు. అయినప్పటికీ సదరు భోగి సన్యాసిరావు వగైరాలు షెడ్యూల్ దాఖల ఆస్తులను 3వ పార్టీలకు నా క్లయింటుకు తెలియజేయకుండా అమ్మాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు నా క్లయింటుకు తెలియవచ్చినది. అందువలన నోటీసు షెడ్యూల్ దాఖల ఆస్తులను సదరు భోగి సన్యాసిరావు వగైరాలు ఎటువంటి క్రయ విక్రయాలు జరపాలని ప్రయత్నించినట్లు అయితే, ఎవరు ముందుకు రాకూడదనియూ, అలా ఎవరైనా కోర్టు ఉత్తరువు ధిక్కరించి షెడ్యూల్ దాఖల ఆస్తులను కొనుగోలు చేయాలని చూచిన యెడల సదరు క్రయ విక్రయాలు నా క్లయింటుకి ఎవ్విధముగా బంధించనేరవనియు, అంతేకాకుండా సదరు కొనుగోలుదారులపై నా క్లయింటు తీసుకోబోయే సివిల్, క్రిమినల్ మరియు తదితర చర్యలకు వారు బాధ్యులగుదురని ఇందుమూలంగా యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

నోటీసు షెడ్యూల్:

Item No.1: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డులలో ఖాతా నెం.722, సర్వే నెం.310-2, 10212.4 చంగు (8538.89 చంమీ) విస్తీర్ణం గల మెట్టు భూమికి హద్దులు: **తూర్పు:** వెంకటేశ్వర రైస్ మిల్ వారి ఖాళీ స్థలం. **పడమర:** నీరు పారే బద్ది. **ఉత్తర:** భోగి సంపత్ కుమార్ మరియు సాహుకారి రామకృష్ణ వగైరాల యొక్క జిరాయితీ పల్లపు భూమి. **దక్షిణ:** C.S.P. రోడ్డు మరియు కాలువ.

Item No.2: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డులలో ఖాతా నెం.722, సర్వే నెం.309-8, 217.8 చంగు (182.10 చంమీ) విస్తీర్ణం గల మెట్టు భూమికి హద్దులు: **తూర్పు:** వెంకటేశ్వర రైస్ మిల్ వారి ఖాళీ స్థలం. **పడమర:** నీరు పారే బద్ది. **ఉత్తర:** భోగి సంపత్ కుమార్ మరియు సాహుకారి రామకృష్ణ వగైరాల యొక్క జిరాయితీ పల్లపు భూమి. **దక్షిణ:** C.S.P. రోడ్డు మరియు కాలువ.

Item No.3: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డులలో ఖాతా నెం.722, సర్వే నెం. 309-10, 48.4 చంగు (40.46 చంమీ) విస్తీర్ణం గల మెట్టు భూమికి హద్దులు: **తూర్పు:** వెంకటేశ్వర రైస్ మిల్ వారి ఖాళీ స్థలం. **పడమర:** నీరు పారే బద్ది. **ఉత్తర:** భోగి సంపత్ కుమార్ మరియు సాహుకారి రామకృష్ణ వగైరాల యొక్క జిరాయితీ పల్లపు భూమి. **దక్షిణ:** C.S.P. రోడ్డు మరియు కాలువ.

Item No.4: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డుల గల సర్వే నెం.302, వార్డు నెం.5, బర్మాల వీధిలో అసెస్మెంట్ నెం.1827రు, డోర్ నెం.10-1827, కదుతున్న దాబా ఇల్లు అవరణమునకు కొలతలు తూర్పు-పడమర 48 అడుగులు (14.64 మీ.) మరియు దక్షిణ-ఉత్తర 11 అడుగులు (3.35 మీ.) అనగా 58.66 చంగు (49.04 చ.మీ.), దాబా ఇల్లుకు కొలతలు తూర్పు-పడమర 48 అడుగులు (14.64 మీ.) మరియు ఉత్తర-దక్షిణ 11 అడుగులు (3.35 మీ.) అనగా 528 చంఅడుగులకు హద్దులు: **తూర్పు:** చదివేంద్రి రోడ్డు. **పడమర:** పంచాయతీ వారి స్థలం. **ఉత్తర:** వారణాసి ఉమ యొక్క దాబా ఇల్లు. **దక్షిణ:** కింగువ మణిమాల యొక్క పాపు.

Item No.5: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డుల గల సర్వే నెం.302, వార్డు నెం.5, బర్మాల వీధిలో అసెస్మెంట్ నెం.1836రు, డోర్ నెం.10-1836, కదుతున్న దాబా ఇల్లు అవరణమునకు కొలతలు తూర్పు-పడమర 27 అడుగులు (8.23 మీ.) మరియు దక్షిణ-ఉత్తర 25 అడుగులు (7.62 మీ.) అనగా 75 చంగు (62.70 చ.మీ.) దాబా ఇల్లుకు కొలతలు తూర్పు- పడమర 27 అడుగులు (8.23 మీ.) మరియు దక్షిణ-ఉత్తర 25 అడుగులు (7.62 మీ.) అనగా 675 చ.అడుగులకు హద్దులు: **తూర్పు:** చదివేంద్రి రోడ్డు. **పడమర:** పోలీస్ స్టేషన్. **ఉత్తర:** సాహుకారి జగన్నాథ స్వామి యొక్క దాబా ఇల్లు. **దక్షిణ:** భోగి ప్రసన్న కుమార్ యొక్క దాబా ఇల్లు.

Item No.6: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డుల గల సర్వే నెం.302, వార్డు నెం.5, బర్మాల వీధిలో అసెస్మెంట్ నెం.1832రు, డోర్ నెం.10-1832, కదుతున్న దాబా ఇల్లు అవరణమునకు కొలతలు తూర్పు-పడమర 45 అడుగులు (13.72 మీ.) మరియు దక్షిణ-ఉత్తర 13 అడుగులు (3.96 మీ.) అనగా 65 చ.గ. (54.34 చ.మీ.), దాబా ఇల్లుకు కొలతలు తూర్పు-పడమర 45 అడుగులు (13.72 మీ.) మరియు దక్షిణ-ఉత్తర 13 అడుగులు (3.96 మీ.) అనగా 585 చ.అడుగులకు హద్దులు: **తూర్పు:** చదివేంద్రి రోడ్డు. **పడమర:** పోలీస్ స్టేషన్. **ఉత్తర:** పొలుమార్తు వెంకటరమణ యొక్క దాబా ఇల్లు. **దక్షిణ:** కదిరెద్దు రామకృష్ణ యొక్క దాబా ఇల్లు.

Item No.7: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డులలో ఖాతా నెం.722, సర్వే నెం.154-2, యె.1.79 సెంట్లు (0.716 హెక్టార్లు) విస్తీర్ణం గల మెట్టు భూమికి హద్దులు: **తూర్పు:** భోగి ప్రసన్న కుమార్ మరియు ఊన్న సురేష్ ల యొక్క జిరాయితీ పల్లం భూమి. **పడమర:** తంగుదు సంజాయ్ కుమారులు వగైరాల యొక్క జిరాయితీ పల్లం భూమి. **ఉత్తర:** సివ్వాపు అప్పమ్మ వగైరాల యొక్క జిరాయితీ పల్లం భూమి. **దక్షిణ:** నీరు పారే బద్ది.

Item No.8: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డులలో ఖాతా నెం.722, సర్వే నెం.83-2, యె.1.33 సెంట్లు (0.532 హెక్టార్లు) విస్తీర్ణం గల మెట్టు భూమికి హద్దులు: **తూర్పు:** కుంబిడి గెడ్డ. **పడమర:** వారణాసి విజయలక్ష్మి వగైరాల యొక్క జిరాయితీ పల్లం భూమి. **ఉత్తర:** యాళల స్వాములు వగైరాల యొక్క జిరాయితీ పల్లం భూమి. **దక్షిణ:** లేరిష్ వెంకట రమణ, శ్రీను విజయలక్ష్మి, మురళి మరియు అప్పలనాయుడు యొక్క జిరాయితీ పల్లం భూమి.

Item No.9: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ సబ్ డివిజన్, వీరఘట్టం మండలం, వీరఘట్టం గ్రామ పంచాయతీ, వీరఘట్టం గ్రామ రెవిన్యూ రెకార్డులలో ఖాతా నెం.722, సర్వే నెం.84-4, యె.1.50 సెంట్లు (0.6 హెక్టార్లు) విస్తీర్ణం గల జిరాయితీ పల్లం భూమికి హద్దులు: **తూర్పు:** కుంబిడి గెడ్డ. **పడమర:** వారణాసి విజయలక్ష్మి వగైరాల యొక్క జిరాయితీ పల్లం భూమి. **ఉత్తర:** యాళల స్వాములు వగైరాల యొక్క జిరాయితీ పల్లం భూమి. **దక్షిణ:** లేరిష్ వెంకట రమణ, శ్రీను విజయలక్ష్మి, మురళి మరియు అప్పలనాయుడు యొక్క జిరాయితీ పల్లం భూమి.

తేది: 08.10.2024

Sd/- Ch.Satyanarayana, B.A.B.L., ADVOCATE
R/O: D.No.6-3-31/1, Municipal Office Road, Amadalavalasa, Srikakulam Dist.-532185. Cell: 9848098139